**కథ**

# జైయింట్ వీల్

**రెండోసారి ఫేన్సీ షాపులో ఏదో బేరమాడుతూ కనిపించినప్పుడు జ్ఞానేశ్వర్ అతన్ని సులభంగానే గుర్తుపట్టాడు. మొదటిసారి పది రోజుల క్రితం రెజిమెంటల్ బజార్‌లో రోడ్డుమీద నడిచి వెళుతున్న అతన్ని గుర్తుపట్టలేదు. ఎక్కడో చూసినట్టు అనిపించినా గుర్తుకు రాలేదు. జ్ఞానేశ్వర్ చూస్తుండగానే అతను కనుమరుగయ్యాడు.**

ఇప్పుడు మళ్లీ కనిపించాడు త్రయంబకరావు.

షాపులోకి నడిచాడు జ్ఞానేశ్వర్.

అతను సింగింగ్ బర్డ్ బొమ్మను చూస్తున్నాడు.

షాపతను దాన్లో రెండు చిన్న బ్యాటరీలను వేసి బొమ్మను బల్ల మీద వుంచి రెండుసార్లు చప్పట్లు కొట్టాడు. వెంటనే ఆ బొమ్మ పంజరంలో వున్న పక్షులు అరిచిన శబ్దం వచ్చింది.

ఆసక్తిగా చూసి "బాగుంది. ఎంత?" అనడిగాడు త్రయంబకరావు.

చెప్పాడతను.

కొంచెంసేపు బేరమాడి చివరకు ధర కుదిరిన తర్వాత "ప్యాక్ చెయ్యి" అన్నాడు. అలా అని తల తిప్పి చూసిన అతనికి తన పక్కనే నవ్వుతూ నిల్చున్న జ్ఞానేశ్వర్ కనిపించాడు.

"బావున్నారా?"

"సారీ.. మీరెవరో గుర్తుపట్టలేదు"

"నా పేరు జ్ఞానేశ్వర్. ఇక్కడే ఓ బేంక్‌లో జాబ్ చేస్తున్నాను"

"ఇంతకు ముందు మనకు పరిచయం వుందా" అడిగాడు త్రయంబకరావు.

"లేదు"

అప్పుడతను ఆశ్చర్యంగా చూశాడు.

జ్ఞానేశ్వర్ నవ్వుతూనే-

"మనం బయటకు వెళ్లాక మాట్లాడుకుందాం. మీరు కొంటున్న బొమ్మ బావుంది ఏదైనా బర్త్‌డే పార్టీకి వెళుతున్నారా?" అనడిగాడు

"అవును. ఇప్పటికీ మీరు గుర్తు రావటం లేదు" అన్నాడు అతను నవ్వే ప్రయత్నం చేస్తూ.

గిఫ్ట్ ప్యాక్ పూర్తయింది. దాన్ని ఓ కేరీబేగ్‌లో వేసి త్రయంబకరావుకు ఇచ్చాడు షాపతను డబ్బులు తీసుకున్న తర్వాత.

ఇద్దరూ రోడ్డు మీదకు వచ్చాక "రెండేళ్ల క్రితం ఏల్చూరులో మధులత హోటల్ దగ్గర మీరున్న వీధి చివర్లో నేనూ వుండే వాడిని. మీ పేరు త్రయంబకరావు. అవునా?" అన్నాడు జ్ఞానేశ్వర్.

"నా పేరు మీకు బాగానే గుర్తుంది. నిజమే. ఇప్పుడు మీరు నాకు గుర్తుకొస్తున్నారు. మా ఇంటి ముందునుంచే మీరు రోజూ వెళ్లే వాళ్లు కదా"

"అవును. ఇప్పుడు చెప్పండి. మీరు ఈ వూరికి వచ్చేశారా?" అడిగాడు జ్ఞానేశ్వర్.

"మూడు నెలల క్రితం నాకు ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. జామై ఉస్మానియా స్టేషన్ దగ్గర వుంటున్నాను. మెహిదీపట్నంలో ఆఫీసు. ఎక్కడైనా కూర్చుని మాట్లాడుకుందాం"

ఇద్దరూ కామత్ హోటల్లోకి వెళ్లారు.

కాఫీ చాలు అన్నాడు జ్ఞానేశ్వర్. అలా అని "నేను మీకంటే ముందుగానే ఇక్కడికి వచ్చాను. ఇక్కడకు వచ్చినా వరూధిని నా దృష్టిలో ఓ పజిల్ గానే వుండిపోయింది. ఆమె గురించే కొన్నిసార్లు అక్కడకు రావాలని ప్రయత్నించాను. కానీ కుదరలేదు."

ఈసారి అతను మరింత ఆశ్చర్యపడి "వరూధిని మీకు బాగా గుర్తున్నట్టుంది" అన్నాడు నవ్వి.

"నిజం చెప్పాలంటే నాకు తెలిసిన ఆడవాళ్లలో అందరికంటే వరూధినే ఎక్కువగా జ్ఞాపకం వుంది. ఆశ్చర్యం ఏమిటంటే నాకు ఆమెతో అసలు పరిచయం లేదు" అన్నాడు జ్ఞానేశ్వర్.

"అదే వరూధినిలో వున్న ప్రత్యేకత. మీరు ఆమెను చూడాలని అనుకుంటున్నారా? ఇప్పుడు ఇక్కడే వుంటోంది"

జ్ఞానేశ్వర్ కళ్లు పెద్దవి చేసి "నిజంగానా?" అన్నాడు.

"ఏడాది క్రితం వరూధిని తండ్రిపోయాడు. ఏదో విషయంలో ఆమె తల్లితో గొడవ పడింది. ఇల్లు వదిలి ఇక్కడకు వచ్చి ఓ ప్రయివేటు ఫర్మ్‌లో జాబ్ చేస్తోంది"

"పెళ్లి చేసుకుందా?"

నవ్వాడు త్రయంబకరావు. నవ్వుతూనే "లేదు" అన్నాడు.

"చెప్పండి. ఆమెను ఎప్పుడు కలుద్దాం? ఆమె ఎడ్రసు మీకు తెలిసే వుంటుంది" క్యూరియస్‌గా అడిగాడు జ్ఞానేశ్వర్.

"తెలుసు. ఆమె మియాపూర్‌లో వుంటోంది. ఆఫీసు జీడిమెట్లలో. ఆఫీసు ఫోన్ నెంబర్ నా దగ్గర వుంది. మనిద్దరం ఎల్లుండి ఆదివారం వాళ్లింటికి వస్తున్నట్టుగా రేపు ఫోన్ చేసి చెబుతాను"

"ఆమె ఏమయినా అనుకుంటుందేమో"

"ఏమీ అనుకోదు. సంతోషిస్తుంది. వరూధిని గురించి మీకు తెలీదు"

"మీకేమీ అభ్యంతరం లేదు కదా" జ్ఞానేశ్వర్ అడిగాడు.

"లేదు. యూ ఆర్ ఆల్వేస్ వెల్‌కమ్. పదండి వెళదాం" అన్నాడు త్రయంబకరావు కాఫీ తాగాక. బిల్లు తనే చెల్లించాడతను.

రోడ్లు సందడిగా వున్నాయి. షాపుల్లో జనం నిండుగా వున్నారు. ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి లైట్లు. ఫుట్ పాత్ మీద మనీపర్సులు, మేజోళ్లు అమ్ముతున్నవాళ్ళు అరుస్తున్నారు పెద్దగా.

బస్టాపు దగ్గరకు వెళ్లిన తర్వాత త్రయంబకరావు తన ఆఫీసు ఫోన్ నెంబరు, ఇంటి ఎడ్రసు చెప్పాడు జ్ఞానేశ్వర్‌కు. అతను కూడా తన బేంక్ ఫోన్ నెంబరూ, ఇంటి ఎడ్రసు చెప్పి "అయితే రేపు నాకు ఫోన్ చేస్తారా?" అనడిగాడు త్రయంబకరావుని.

"చేస్తాను. ఆదివారం మనం ఎక్కడ కలుసుకోవాలో కూడా చెబుతాను"

"థాంక్స్ త్రయంబకరావుగారూ..చివరగా ఒక ప్రశ్న..ఇంతకీ మీరు పెళ్లి చేసుకున్నారా?"

"లేదు. ఇంకా బ్రహ్మచారినే" అంటూ నవ్వాడు త్రయంబకరావు.

"నాలాగే....మరి నే వెళతాను" అతనితో కరచాలనం చేసి రోడ్డుమీదకు వచ్చాడు జ్ఞానేశ్వర్.

పడుకున్నప్పుడు ఆ రాత్రి అతని కళ్లముందు వరూధిని పదే పదే కనపడింది. నిజానికి వరూధిని మరీ అంత అందంగా వుండదు. కానీ ఆమెలో అంతులేని ఆకర్షణ వుంది. ముఖ్యంగా ఆ కళ్లు. ఆమె కళ్లు నక్షత్రాల్లా మెరుస్తూ, ఎదుటివాళ్లను ఆహ్వానిస్తున్నట్టుగానూ, చిలిపిగా నవ్వుతున్నట్టుగానూ వుంటాయి.

ఒక దశలో జ్ఞానేశ్వర్ ఆమెతో పరిచయం చేసుకోవాలని అనుకున్నాడు. అలా అనుకున్న తర్వాత ఒక రోజు రాత్రి సినిమా థియేటర్‌లో త్రయంబకరావు-వరూధిని కనిపించారు పక్క పక్కనే కూర్చుని. త్రయంబకరావు-వరూధిని వాళ్ళింట్లో అద్దెకు వుండేవాడు.

వాళ్లిద్దరూ ఆపైన రెండుసార్లు కలిసే కనిపించారు. ఒకసారి ఎగ్జిబిషన్‌లోనూ ఇంకోసారి

ఐస్‌క్రీం పార్లర్‌లోనూ.

వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారనీ, పెళ్లి చేసుకుంటారనీ అనుకుంటున్నప్పుడు ఒక రోజు వరూధిని మరో యువకుడితో కలిసి సినిమా థియేటర్లో కనిపించింది. ఆ తర్వాత ఓ నడివయసు మనిషితో పార్కులో కబుర్లు చెబుతూ జ్ఞానేశ్వర్ కంటపడింది.

ఇవన్నీ చూసిన తర్వాతనే అతనికి వరూధిని అర్థంకాని మనిషిలా ఓ పజిల్‌లా తయారయ్యింది. ఆమె గురించి తెలుసుకునే ప్రయత్నంలో వున్నప్పుడు అక్కడినించి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది జ్ఞానేశ్వర్‌కు.

మర్నాడు సాయంత్రం నాలుగు గంటలు దాటుతున్నప్పుడు త్రయంబకరావు ఫోన్ చేశాడు జ్ఞానేశ్వర్‌కు. వాళ్లిద్దరినీ వరూధిని సాదరంగా తన ఇంటికి ఆహ్వానించిందని చెప్పి ఆదివారం ఉదయం తనని జ్ఞానేశ్వర్ ఎక్కడ కలుసుకోవాలో కూడా చెప్పాడు.

సంతోషం కలిగింది జ్ఞానేశ్వర్‌కు. ఆ రాత్రి అతను ఎప్పుడు తెల్లవారుతుందా అనే ఆలోచనతోనే గడిపాడు.

ఉదయం ఎనిమిదిన్నరకు త్రయంబకరావును సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర కలుసుకున్నాడు. ఇద్దరూ పటాన్‌చెరు వెళ్లే బస్సెక్కారు.

''ఇక్కడకు వచ్చిన తర్వాత వరూధినిని మీరు కలిశారా?'' అడిగాడు జ్ఞానేశ్వర్ బస్సు వెళుతున్నప్పుడు.

''రెండుసార్లు కలిశాను''

''ఏదయినా మార్పుందా ఆమెలో''

''మీరే చూస్తారు గదా.. ఏమీ లేదనుకుంటాను. హైదరాబాద్ నీళ్లు వంటికి పడినట్టున్నాయి. కొంచెం లావయ్యింది. అంతే''

''మీరిద్దరూ పెళ్లి చేసుకుంటారేమో అనుకున్నాను అప్పట్లో''

త్రయంబకరావు నవ్వి ''మీరే కాదు చాలామంది అనుకున్నారు. వరూధిని కూడా చాలామందిని చేసుకుంటుందని కూడా అప్పట్లో పుకార్లు లేచాయి'' అన్నాడు.

''ఇంతకీ వరూధిని పెళ్లెందుకు చేసుకోలేదు''

''ధైర్యముంటే ఆమెనే అడగండి''

''మీరెప్పుడూ అడగలేదా?'' జ్ఞానేశ్వర్ అడిగాడు.

''లేదు. మా మధ్య ఎప్పుడూ పెళ్లి విషయం రాలేదు''


మియాపూర్‌లో బస్సు దిగి వెళ్లేసరికి వరూధిని ముందు గదిలో కూర్చుని ఏదో వార పత్రిక చదువుతోంది.

ఆమెను చూడగానే ఎందుకో జ్ఞానేశ్వర్ గుండె కొంచెం వేగంగా కొట్టుకున్నది. త్రయంబకరావు చెప్పినట్టుగానే వరూధిని కొంచెం లావయి రంగు కూడా వచ్చింది.

''బావున్నారా?'' ఆమే పలకరించింది జ్ఞానేశ్వర్‌ని నవ్వుతూ.

కూర్చున్న తర్వాత అన్నది వరూధిని జ్ఞానేశ్వర్‌తో-

''మీరు నాకు బాగానే గుర్తున్నారండి. అప్పట్లో నేను కనపడినప్పుడల్లా క్యూరియస్‌గా చూసేవారు కదా?''



జ్ఞానేశ్వర్ సిగ్గుపడ్డాడు.

ఆమె కళ్లలో అదే కాంతి. నవ్వుతూ పలకరిస్తున్నట్టు, రమ్మని ఆహ్వానిస్తున్నట్టు అనిపించింది అతనికి.

స్టవ్ వెలిగించి పాల్లో టీ పొడి వేసి మరగబెడుతూ మధ్యలో వెనక్కు తిరిగి ''మా వీధిలో నాతో పరిచయం చేసుకోని మగాడు మీరొక్కరే జ్ఞానేశ్వర్‌గారూ'' అన్నది వరూధిని.

జ్ఞానేశ్వర్‌కు షాక్ కొట్టినట్టుగా అనిపించి కుర్చీలో సర్దుకు కూర్చుని త్రయంబకరావుని చూశాడు. అతను వరూధిని పడేసిన వారపత్రికను చూస్తున్నాడు.

ఆమె అందరిలాంటి మనిషి కాదని జ్ఞానేశ్వర్ అనుకున్నాడు ఇంకోసారి.

టీ తాగుతూ వాళ్ల ఎదురుగా కూర్చుంది ఆమె.

రెండు గదుల ఇల్లు. రెండో గది చిన్నది. అందంగా సర్దుకుంది.

''ఏమయినా మాట్లాడండి'' అన్నదామె వాళ్లు మౌనంగా వుండటంతో.

''నువ్వే చెప్పు'' అన్నాడు త్రయంబకరావు.

**ప్రతాప రవిశంకర్**

## లోగుట్టు

కొన్ని సినిమాల వల్ల మరికొన్ని సినిమాలు ఆలస్యం అవుతుంటాయి. ప్రియాంకాచోప్రా హీరోయిన్‌గా అనిల్ దేవ్‌గన్ నిర్మిస్తున్న కొత్త చిత్రం షూటింగ్ కొన్నాళ్లపాటు ఆపేసినట్టు తెలిసింది. అసలు సంగతేంటంటే సంజయ్ గుప్తా 'ప్లాన్' చిత్రాన్ని పూర్తిచేసేందుకు అనిల్ దేవ్‌గన్ చిత్రాన్ని పక్కనపెట్టాలని నిర్ణయించిందీ భామ. ప్లాన్ చిత్రానికి సంబంధించిన పనులన్నీ శరవేగంగా పూర్తిచేస్తూ హలంటోంది ప్రియాంకా. ప్లాన్ కిచ్చినంత ప్రాధాన్యం ఆపేసిన చిత్రానికి ఇవ్వడం లేదు. అనిల్‌కి ప్రియాంకాకీ మధ్య ఏమైనా జరిగిందేమో అని పరిశ్రమవర్గాలంటున్నాయి. లోగుట్టు ప్రియాంకాకే ఎరుక.

''ఉద్యోగం బోర్ కొడుతోంది. అయినా తప్పదు. బతకాలిగదా'' అన్నది నవ్వి.

''పోనీ మీకిష్టమైన ఉద్యోగం చెయ్యండి'' జ్ఞానేశ్వర్ అన్నాడు టీ కప్పును కింద పెట్టి.

''నాకు బేంక్‌లో జాబ్ చెయ్యాలని వుంది. ఎవరిస్తారు?''

''నిజమే'' అన్నాడు జ్ఞానేశ్వర్.

''సర్లే..సరదాగా పేకాడదామా రండి'' అన్నది వరూధిని త్రయంబకరావుతో.

''పేకా? కార్డ్స్ లేవుగా'' అన్నాడతను.

''ఉన్నాయి. పోయిన సన్ డే చలపతి తీసుకు వచ్చాడు. ఆడదామా?''

తల వూపాడు త్రయంబకరావు. అంతే గానీ చలపతి ఎవరని ఆమెను అడగలేదు, ఆమె కూడా చెప్పలేదు.

మూడు కుర్చీలకు మధ్యలో టీపాయిని జరిపి దాని మీద న్యూస్ పేపర్ పరిచింది.

జ్ఞానేశ్వర్ అడిగాడు ''వట్టిగా ఆటమేనా? డబ్బులు పెడదామా?'' అని

''వట్టిగా ఆడను. ఎంతో కొంత డబ్బులు పెట్టాలి'' అన్నది వరూధిని

గేమ్‌కు యాభై రూపాయలతో ఆట మొదలు పెట్టారు. ఆట మధ్యలో ఇంకో రెండుసార్లు వరూధిని టీ కలిపి ఇచ్చింది.

ఒక గేమ్ వరూధిని గెల్చింది. ఇంకో గేమ్ జ్ఞానేశ్వర్ గెలిచాడు.

''మీకు చెప్పటం మరిచాను. నేను వంట చెయ్యలేదు. ముగ్గురం ఏదయినా హోటల్లో భోజనం చెయ్యాల్సిందే'' చెప్పింది ఆమె.

''ఆల్‌రైట్. నాకు అభ్యంతరం లేదు. మరి జ్ఞానేశ్వర్ నీ చేతి వంట తినాలని అనుకున్నాడేమో'' అన్నాడు త్రయంబకరావు కర్చీఫ్‌తో మొహానికి పట్టిన జిడ్డును తుడుచుకుంటూ.

''ఆయనలా అనుకుని వుంటే ఆ అవకాశం ఇంకోసారి ఇస్తాను'' అన్నది వరూధిని.

నిజానికి ఆరోజు వరూధిని తమకు వండి పెడుతుందని అనుకున్నాడు జ్ఞానేశ్వర్.

ఆమె బయటకు రావటానికి ముందు ఇంకోసారి మొహానికి పౌడర్ అద్దుకుంది. త్రయంబకరావు మాత్రం అద్దంలో చూసుకుంటూ తల దువ్వుకున్నాడు. మొహం కడుక్కుంటారా? అని ఆమె అడిగినప్పుడు అవునని చెప్పటానికి జ్ఞానేశ్వర్ సిగ్గుపడ్డాడు ఎందుకో-

ఇంటికి తాళం పెట్టింది.

ముగ్గురూ బయటకు వచ్చి ఆటో ఎక్కి కూకట్‌పల్లికి చేరుకున్నారు.

ఏ హోటల్లో భోజనం బాగుంటుందో తనే చెప్పింది వరూధిని.

పోయిన ఆదివారం నాడు తనూ చలపతి ఆ హోటల్లోనే భోజనం చేశామని చెప్పిందామె మధ్యలో.

తర్వాత ఇద్దరూ తీపి కిళ్లీలు వేసుకున్నారు.

''నాకు నిద్ర వస్తోంది'' అన్నది వరూధిని కొంచెంసేపటికి.

''ఆటో ఎక్కి ఇంటికి వెళ్లు'' అన్నాడు త్రయంబకరావు.

ఇంకొంచెం సేపు ఆమె అక్కడ వుంటే బావుండుననుకున్నాడు జ్ఞానేశ్వర్. కానీ ఆమె ఇంటికి వెళ్లటానికి సిద్ధపడింది.



''ఈ వైపు వచ్చినప్పుడు ఎప్పుడైనా మా ఇంటికి రండి. నా వంట రుచి చూద్దురు గాని'' నవ్వుతూ చెప్పింది ఆమె.

''అవును. వరూధిని బఠాణీ ఆలుగడ్డ కూర బాగా చేస్తుంది'' అన్నాడు త్రయంబకరావు.

''నీ కాంప్లిమెంటుకు థాంక్స్ మిస్టర్ రావ్. ఇక వెళతాను'' అని జ్ఞానేశ్వర్‌కు కూడా చెప్పి ఆటో ఎక్కింది వరూధిని.

ఆమె వెళ్లిన కాసేపటికి త్రయంబకరావు బస్సుకోసం ఎదురుచూస్తూ జ్ఞానేశ్వర్‌ని అడిగాడు-

''వరూధిని గురించి మీరేమనుకుంటున్నారు?''

''నేనేమీ అనుకోటం లేదు. ఆమె ఇప్పటికీ నాకో పజిల్''

''ఆమె గురించి నేను కొంచెం మాత్రం చెప్పగలను''

''ఏమని?''

''తెలివైనది. స్నేహాన్ని, స్నేహితుల్ని కోరుకుంటుంది. ఎప్పటికీ ఆడదానిగా తన హద్దులు దాటనిది. ఒకవేళ ఎప్పుడయినా వరూధిని హద్దులు దాటి వుంటే అలా ఆమెతో హద్దులు దాటిన మగవాడిని నేనే అయివుండేవాణ్ణి. అందుకే వరూధిని అంటే నాకు గౌరవం''

బస్సొచ్చింది. ఎక్కారు.

ఆ రాత్రి జ్ఞానేశ్వర్ చాలాసేపటి వరకూ త్రయంబకరావు-వరూధిని గురించి చెప్పిన మాటల గురించే ఆలోచించాడు. అతని మాటల్లో జ్ఞానేశ్వర్‌కు వరూధిని ఎవర్నీ నొప్పించదనే విషయం మాత్రం బాగా అర్థమయింది.

నాలుగు రోజులు ఎట్లాగో వుండగలిగాడు గా ) ఆ తర్వాతనే జ్ఞానేశ్వర్‌కు వరూధినిని చూడక ండా వుండగలగటం కష్టమయ్యింది. ఆరోజు ంక్ నించి బయటకు వచ్చి సరాసరి వరూధిని ఇ టికి బయల్దేరాడు.

మియాపూర్‌లో బస్సు దిగి వెళ్లేసరికి వరు ధిని అప్పుడే ఆఫీసు నుంచి వచ్చి ఇంటి ( ళం తీస్తోంది.

''మీరా!'' అన్నది కొంచెం ఆశ్చర్యంగా ( తన్ని చూసి.

''అవును. నేనే. ఇటువైపు వచ్చినప్పుడు మీ ఇంటికి రమ్మని చెప్పారు గదా..ఇటువైపు వచ ను. మీ ఇంటికి వచ్చాను'' అన్నాడు.

''కూర్చోండి. ఇప్పుడే వస్తాను'' అని ఆమె బయటకు వెళ్లి పావుగంటకు ఆలుగడ్డలు తీస కువ చ్చింది.

వాటిని చూసి ''నేను మీ వంట రుచి చూ( లని రాలేదు'' అన్నాడు జ్ఞానేశ్వర్ నవ్వుతూ.

''పోన్లెండి..వచ్చారుగదా..భోజనం చేసి వెళ్లండి'' అన్నది.

రాత్రి ఎనిమిది గంటల వరకూ ఇద్దరూ పేకాడారు.

''ఆశ్చర్యం..మీరు వస్తారని నాకు తెలీదు కదా..అయినా పొద్దుటే బఠాణీలు నానబో శాను'' అన్నది ఆమె మధ్యలో.

''సిక్స్త్ సెన్స్'' అన్నాడు జ్ఞానేశ్వర్.

ఆమె తర్వాత తింటానని అన్నది కానీ అతను విన్లేదు. ఇద్దరూ కలిసి భోజనం చేశారు. త్రయంబకరావు చెప్పినట్టుగానే ఆమె బఠాణీ ఆలుగడ్డ కూరను అద్భుతంగా చేసింది.

మెచ్చుకున్నాడు.

బయలుదేరే ముందు ఆమెతో అన్నాడతను.

''మిమ్మల్ని ఒక మాట అడగాలి''

''వెల్‌కమ్'' నవ్వింది.

''మీరెందుకు ఇప్పటివరకూ పెళ్లి చేసుక లేదు?''

''వెరీ సింపుల్. నన్ను పెళ్లి చేసుకునే సాప సవంతుడు ఇంతవరకు దొరకలేదు''

''అంటే?'' అర్థమయినా అతను కానట్టు అడిగాడు.

''మీకు తెలుసు. అయినా చెబుతాను నేనో జెయింట్‌వీల్ లాంటి దాన్ని జెయింట్ వీల్ మనల్ని ఎంత ఎత్తుకు తీసుక పోతుందో అంత కిందకీ తీసుకువెళుతుంది నాతో సినిమాలకీ, షికార్లకీ తిరిగిన మగాడ తను ఎంతో ఎత్తుకు ఎదిగినట్టు ఫీలవ తాడు. అదే మగాడు నేను మరో మగాడితో తిరగటం చూసినప్పుడు కుంగిపోతాడు. ఆడదానికి ఆడ స్నేహితులున్నట్టుగానే, మగ స్నేహితులు ఎంద కు వుండకూడదనే ఆలోచన నాది. నాకు స్నేహం ముఖ్యం. ఇందువల్లనే నా పెళ్లి కాలేదని నాకు తె సు. అందుకే ఈమధ్య నేనో నిర్ణయానికి వచ్చా ).''

''ఏమిటో చెప్ప డి''

''నన్ను పెళ్లి చేసు కుంటాననే మగాడు తటస్థపడి నప్పుడు నా మగ స్నేహాలకు ముగింపు పలకాలను కుంటున్నాను''

''ఎందుకని?''

''ఇది కూడా వె సింపుల్. ఒంటరి జీవితాన్ని గడపటం నాకిష్టం లేదు. ఆడదానికి పెళ్లి కూడా అవసరమే. అది క సాంఘిక భద్రత. కుటుంబ వ్యవస్థకు పునాది''

ఆ రాత్రి జ్ఞానేశ్ర్ తనకు వరూధినిని పెళ్లి చేసు కునే ధైర్యం వుంద ? అనే విషయం గురించి ఎక్కు-వగా ఆలోచించాడు. తెల్లవారినా ఏమీ తేల్చుకోలేకపోయాడు.

బేంక్‌కు వెళ్లే మధ్యలోనే త్రయంబకరావు ఆఫీసుకు ఫోన్ చేసి అతనికి తను వరూధినిని కలుసుకున్నట్టు, తనకీ ఆమెకీ మధ్య జరిగిన సంభాషణ గురించి చెప్పాడు జ్ఞానేశ్వర్.

''గుడ్..ఐతే వరూధిని కోరిక తీరింది'' అన్నాడతను నవ్వి.

''అంటే?''

''అప్పట్లో ఆ వీధిలో ఆమెతో తిరగని మగాడు మీరే కదూ?''

ఆ తర్వాత రెండు రోజుల వరకూ జ్ఞానేశ్వర్ ఆమెను పెళ్లి చేసుకోవటం గురించే ఆలోచిస్తూ వుండిపోయాడు ఎటూ తేల్చుకోలేక. మూడో రోజు మధ్యాహ్నం అతనీ ఆలోచనలో వున్నప్పుడు లంచ్ టైంలో త్రయంబకరావు నించి ఫోన్ కాల్ వచ్చింది.

''జ్ఞానేశ్వర్‌గారూ...నిన్ననే వరూధిని ఇంటికి వెళ్లాను. మీకో షాకింగ్ న్యూస్. వరూధినిని నేను పెళ్లి చేసుకోబోతున్నాను. వరూధిని కూడా ఒప్పుకుంది'' చెబుతున్నాడతను.

త్రయంబకరావుకు అభినందనలు చెప్పాలని కూడా వెంటనే తోచలేదు జ్ఞానేశ్వర్‌కి.

❖

## నాకెంతో ఇష్టం

**మోడలింగ్ రంగం నుంచి సినీ రంగానికి వచ్చిన రీమాసేన్‌కి సినిమాలంటే ఎంతో ఇష్టంట. 'యాడ్స్‌కి మోడలింగ్ చేయడం ఎంతో కష్టం. ఎందుకంటే ఇక్కడ టైం చాలా తక్కువగా ఉంటుంది. భావ వ్యక్తీకరణ ఇబ్బందితో కూడుకున్నది. అదే సినిమాల్లో అయితే కొంచెం టైం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మనం అనుకున్నట్టుగా నటించొచ్చు. సమాజానికి ఉపయోగపడే సినిమాల్లో నటించడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాను' అని చెప్పే రీమా నటన కోసం తానేమీ డాన్స్ అకాడమీల్లో చేరలేదంటోంది. రెండురంగాల్లో బాగా సంపాదించిన ఎక్కువ పేరు, ప్రతిష్ఠలు సినిమా రంగంనుంచే వస్తాయని చెబుతోంది భామ.**

